లక్ష్మమ్మకు నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు

లక్ష్మమ్మకు పలువురు ప్రముఖుల నివాళి

చిట్యాల, అక్టోబర్ 20 : సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం చిట్యాలలోని వీజీఎస్ ఫంక్షన్‌హాల్లో ఆమె దశదినకర్మ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, జి. నాగయ్య, టి.సాగర్, చెరుకు సుధాకర్, దైద రవీందర్, అరుణాజ్యోతి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండీ జహంగీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, కల్లూరి మల్లేశం, బొంతల చంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, అక్టోబర్ 20: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం స్థానిక కైరలీ పాఠశాలలో పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్, షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మునీర్‌అహ్మద్‌షరీఫ్, షీటీఎం ఎస్ఐ నరేశ్, ఏఎస్ఐ భిక్షం, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, వెంకట్‌రామ్, పల్లె కిశోర్‌కుమార్, షేక్ అహ్మద్, బాలాజీ, జాకీర్, శ్రీధర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, రహీంఖాన్ పాల్గొన్నారు.

నల్లగొండలో రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన

వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 20 : నల్లగొండ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనను ఆదివారం అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని సూచించారు. ఈ ప్రదర్శనలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి చీరలు, గద్వాల్ చీరలు, నారాయణపేట్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వస్త్ర ప్రదర్శన వచ్చే నెల 2 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట చేనేత, జౌళి శాఖ ఏడీ పి.వెంకటేశం పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పతనం ఖాయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 : అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగిలి త్వరలోనే పతనమవడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూటకో మాట, రోజుకో వాగ్దానంతో రైతాంగాన్ని పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ సర్కారు వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. పది నెలలుగా రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని, దాంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న ప్రభుత్వానికి రాబోయే

ఎన్నికల్లో రైతులే కర్రు కాల్చి వాత పెడతారన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న డీసీఎం

- రెండు ఆవులు, ఏడు ఎద్దులు మృతి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 : అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం ఆగిఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటన నార్కట్‌పల్లి పట్టణ సమీపంలో 65వ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు 40 పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం అతివేగంగా వెళుతూ నార్కట్‌పల్లి సమీపంలోని పూజిత హోటల్ వద్ద ఆగిఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. డీసీఎంలో 9 ఆవులు, 31 ఎద్దులు ఉండగా.. రెండు ఆవులు, 7 ఎద్దులు మృతి చెందాయి. మిగిలిన వాటికి గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పశువులను మిర్యాలగూడలోని గోశాలకు తరలించారు. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్‌తో పాటు ఇద్దరు కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక కామినేని దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవంబర్‌లో జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలు

రామగిరి, అక్టోబర్ 20 : జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు, ఇన్‌స్పైర్ –మనక్ అవార్డులకు సంబంధించిన ఎగ్జిబిషన్ నవంబర్ మూడో వారంలో నిర్వహించనున్నట్లు డీఈఓ భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేందుకు జిల్లాలోని అన్ని పాఠశాల్లోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని, సెల్ 9848578845ను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మాడుగులపల్లి: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు, సీఎం దిష్టిబొమ్మల దహనం

త్రిపురారం, అక్టోబర్ 20: తాము అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పైసా కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. వానకాలం సీజన్‌కు సంబంధించి రైతుభరోసా నిధులు విడుదల చేయకపోవడానికి నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, రాబోయే రోజుల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారన్నారు. రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి కనీసం 45శాతం మంది రుణాలు కూడా మాఫీ చేయలేదన్నారు. రైతుల ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో కేవలం సన్న రకం ధాన్యానికి మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరిన గ్రూప్– 1 అభ్యర్థులను ప్రభుత్వం లాఠీలతో కొట్టించిందని, హైడ్రా పేరుతో నిరుపేదల ఇండ్లు కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, నాయకులు చందు, దస్తగిరి, చింతకాయల యాదయ్య, అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, బైరం కృష్ణ, కొణకంచి సత్యనారాయణ, నాగరాజు, సయ్యద్, వెంకన్న, సైదులు, సాయిలు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గట్టుప్పల్ : మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలి : మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తామన్న వానకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఎకరాకు రూ.15వేల రైతుభరోసా ఇస్తామని, ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం వాటిని విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం, మంత్రులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వానకాలానికి రైతుభరోసా ఇవ్వడం లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించడం దారుణమన్నారు. రైతులకు రుణమాఫీ, ధాన్యానికి రూ.500 బోనస్ హామీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే పరిస్థితి లేదని విమర్శించారు. రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, లలితాహతీరాంనాయక్, సంపత్, ఇలియాస్‌ఖాన్, చిర్ర మల్లయ్యయాదవ్, ఎండీ.షోయబ్, భిక్షంగౌడ్, కోదాటి రమా, స్వర్ణలత పాల్గొన్నారు.

కాగ్రెస్ సర్కారును బొందపెట్టడం ఖాయం

హాలియా : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే కాలంలో రైతులు బొందపెట్టడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. వానకాలంలో రైతు భరోసా నిధులను ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పార్టీ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, వడ్డే సతీశ్‌రెడ్డి, దోరేపల్లి వెంకటయ్య, రావుల లింగయ్య, సురభి రాంబాబు, బందిలి సైదులు, నర్సింహ, హుస్సేన్, జానకిరాములు, నాగులవంచ తిరుపతిరావు, షేక్ సిరాజ్, కామల్ల రాములు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్ పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో..

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. దేవరకొండలో మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి సుబాశ్‌గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, జానిబాబా, నాయకులు పాల్గొన్నారు. చందంపేటలో మాజీ సర్పంచుల రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు లోక్యానాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శంకర్ నాయక్, సత్యనారయణగౌడ్, గోసుల శివ, బాలవర్ధిరాజు పాల్గొన్నారు. నేరేడుగొమ్ములో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బాలయ్య, నాయకులు వెంకటయ్య, రాములు, బావోజీ, అంజయ్య పాల్గొన్నారు. చింతపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లంకి చంద్రశేఖర్, విజమూరి రవి, మర్రు రామరావు, రమావత్ కొండల్ నాయక్, నాయకులు పాల్గొన్నారు. పెద్దఅడిశర్లపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్గూరి వల్లపురెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, మాద సుధాకర్, ఆర్. దామోదర్, నరేందర్, నాయకులు పాల్గొన్నారు.డిండిలో బీఆర్ఎస్ నాయకులు గిరమోని శ్రీనివాసులు, పున్న లింగమయ్య, బాసిత్, చంద్రయ్య, జయవర్ధన్, తిర్పతయ్య, శ్రీనివాస్‌గౌడ్, పీర్ మహ్మద్ పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గంలో..

చండూరు : మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. చండూరు చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, పార్టీ పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డి, నాయకులు కురుపాటి సుదర్శన్, బొడ్డు సతీశ్‌గౌడ్, పెద్దగొని వెంకన్న, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాంపల్లి మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, మాల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, పొగుల వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మర్రిగూడలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మునగాల నారాయణరావు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట కూరి శంకర్‌యాదవ్, బచ్చు రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు. మునుగోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పగిళ్ల సతీశ్‌కుమార్, ఈద శరత్‌బాబు, పూల వెంకన్న, దోటి కర్ణాకర్, ఐతగోని విజయ్‌కుమార్, మారగోని అంజయ్యగౌడ్, వనం లింగయ్య, బోయపర్తి సురేందర్, గట్టుప్పుల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఈడం కైలాస్, అంజనేయులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో ..

శాలిగౌరారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, నాయకులు మామిడి సర్వయ్య, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, గుజిలాల్ శేఖర్‌బాబు, దాసరి నథానియోల్, అక్కెనపెల్లి శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళాదశరథ పాల్గొన్నారు.

డిండి : మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొండమల్లేపల్లిలోని చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు

చందంపేట : మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నేరేడుగొమ్ములో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

చింతపల్లి : మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రలోని చౌరస్తా వద్ద ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు

మిర్యాలగూడ: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చండూరులో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

మర్రిగూడ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హాలియాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవూర : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి(సాగర్) :సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

గుర్రంపోడు : నిరసన ప్రదర్శనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సమ్మేళనంలో పాల్గొన్న దోమపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

శాలిగౌరారం :ఆకారంలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నల్లగొండ రూరల్,అక్టోబర్ 20: నల్లగొండ మండలంలోని దోమలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల 2002 –03 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం దీపకుంటలోని పద్మవాతి ఫంక్షన్‌హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొన్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మామిళ్ల సైదులు, ఏనుగు మధుసూదన్‌రెడ్డి, పాలకూరి నరేందర్, రమేశ్, సతీశ్, శంకర్, వసుమతి, శ్రవంతి పాల్గొన్నారు.

ఆకారంలో..

శాలిగౌరారం : మండలంలోని ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 2005–06 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.

శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదుచేసిన బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు,అక్టోబర్ 20 : మండలంలోని గుండ్లోరిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నుంచి గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గతంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు దానిని పరిశీలించారు. శిలాఫలకాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ధ్వంసమైన శిలాఫలకం

చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థిని మృతి

నీలగిరి/మిర్యాలగూడ, అక్టోబర్ 20 : నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మిర్యాలగూడ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఆర్. శిరీష ఆదివారం ఉదయం మృతి చెందింది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సాత్‌తండాకు చెందిన శిరీష పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. దసరా సెలవులకు వెళ్లి ఈ నెల 18న పాఠశాలకు వచ్చింది. అదేరోజు సాయంత్రం కండ్లు తిరుగుతున్నాయని చెప్పడంతో పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం ఆమెను ప్రశ్నించగా తాను ఇంటి వద్ద పురుగుల మందు తాగి వచ్చినట్లు చెప్పడంతో ఆమె ప్రథమ చికిత్స చేసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నల్లగొండలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందింది. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా సొంతూరు సాత్‌తండాలో దహన సంస్కారాలు నిర్వహించారు. గిరిజన గురుకుల హాస్టల్ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో జిల్లా కోఆర్డినేటర్ అగస్టీన్ ఈ విషయమై సమగ్ర విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు సమాచారం.

చదువంటే ఇష్టం లేకనే ఆత్మహత్య

దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన బాలిక తనకు చదువంటే ఇష్టం లేదని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు నచ్చజెప్పి పాఠశాలకు తీసుకొచ్చారు. దాంతో తనను బలవంతంగా హాస్టల్‌కు పంపుతున్నారనే ఆవేదనతో పాఠశాలకు వచ్చే ముందు ఇంట్లో ఉన్న గడ్డిమందును సేవించి ఏమీ తెలియకుండా తన తండ్రితో కలిసి హాస్టల్‌కు వచ్చింది. సాయంత్రం వరకు ఎవరికీ చెప్పకపోవడంతో మందు ప్రభావం శరీరమంత